విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 43 | volume: 1, Issue:43 | మంగళవారం 9 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఆగని ఇజ్రాయిల్ మారణహోమం



వేలాది మంది పాలస్తీనియన్లు మతి చెందినా ఇజ్రాయిల్ మారణహొమాన్ని ఆపడం లేదు. తాజాగా గాజాపై శుక్రవారం జరిపిన దాడులతో ఏడుగురు చిన్నారులతో సహా 50 మందికిపైగా పాలస్తీనియన్లు మతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. అలాగే శనివారం తెల్లవారుజాము నుంచే ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. ఉత్తర గాజాలోని పాలస్తీనియన్ల ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. గాజా నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఒక ఎత్తైన భవనాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్వంసం చేసింది. దీంతో అక్కడ కూడా నరక ద్వారాలు తెరుచుకున్నాయని ఇజ్రాయిల్ రక్షణశాఖ మంత్రి ఇటామర్ బెన్-గ్విర్ అన్నారు. శనివారం అల్ షిఫా ఆస్పత్రిపై జరిపిన దాడిలో ఒక చిన్నారుతో సహా ఐదుగురు మతి చెందారు. అలాగే అల్ షుహాదా స్క్వేర్‌కు పశ్చిమాన ఉన్న శరణార్ధి శిబిరంపై ఇజ్రాయిల్ సైన్యం బాంబుదాడికి పాల్పడడంతో ఐదుగురు మతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. కాగా, అక్టోబర్ 7, 2023లో మొదలైన గాజాపై ఇజ్రాయిల్ దాడిలో అధికారిక లెక్కల ప్రకారం 64,300 మంది చనిపోయారు. 162,005 మంది గాయాలపాలయ్యారు.

## తండ్రిని చంపిన కసాయి కొడుకు




నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వాసవినగర్ లో వృద్ధుడు చాగొండ బాలయ్య నివాసం ఉంటున్నాడు. బాలయ్యకు ముగ్గురు కుమారులు. ఇందులో ఒకరు గతంలోనే మరణించాడు. మిగిలిన ఇద్దరి కుమారులకు పెళ్లిలు అయ్యాయి. ఎవరి సంసారాన్ని వారు విడిగా ఏర్పాటు చేసుకున్నారు. ఇక బాలయ్య స్థానికంగానే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే రోజు మాదిరిగానే ఈనెల 3వ తేదీన మధ్యాహ్నం గం.3.00లకు తన పొలం వద్దకు వెళ్లాడు. అయితే రాత్రైన బాలయ్య ఇంటికి రాకపోవడంతో ఆయన భార్య పెద్ద కుమారుడు మల్లయ్యకు సమాచారం ఇచ్చింది. దీంతో మల్లయ్య పొలం వద్దకు వెళ్లి చూడగా తండ్రి బాలయ్య స్కూటీ పక్కనే ఉన్న చిన్న కుమారుడు బీరయ్య పొలం షెడ్డు వద్ద కనిపించింది. అయితే గడచిన కొన్ని నెలలుగా తండ్రి బాలయ్య, కుమారుడు బీరయ్య మధ్య గొడవలు నడుస్తున్నాయి. ఇరువురు మాట్లాడుకోవడం లేదు. ఈ క్రమంలో బాలయ్య ద్విచక్ర వాహనం అక్కడ ఉండడం అనుమానాలను రేకెత్తించింది. వెంటనే షెడ్డు వద్దకు వెళ్లి చూడగా అక్కడక్కడ రక్తపు మరకలు కనిపించాయి. చుట్టూ పక్కల మొత్తం వెతికిన ఎక్కడ ఎవరు కనిపించలేదు. ఇక ఈ మొత్తం వ్యవహారంపై మరునాడు ఉదయం కల్వకుర్తి పోలీసులకు పెద్ద కుమారుడు మల్లయ్య ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు చిన్న కుమారుడి పొలం వద్ద ఉన్న షెడ్డు, రక్తపు మరకలను గమనించి అక్కడే ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. తండ్రి బాలయ్యపై కుమారుడు బీరయ్య కర్రతో విచక్షణ రహితంగా దాడి చేసి చంపిన దృశ్యాలను చూసారు. దీంతో బాలయ్యను కుమారుడే హత్య చేసినట్లు నిర్ధారణకు వచ్చిన పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే తండ్రి బాలయ్యను కొట్టి చంపిన తర్వాత వరుసకు మేనల్లుడు అయ్యే వోరే అంజిని కారు తీసుకునిరమ్మని చెప్పాడు బీరయ్య. ఈ మొత్తం వ్యవహారాన్ని బాలయ్య జీతగాడు రామచంద్రి చూసాడు. విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని


మిగితా 7లో...


## మేడారం అభివృద్ధి పనులు
## వంద రోజుల్లో పూర్తి చేయండి

- మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్...
- మేడారం అభివృద్ధికి సంబంధించి డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి...
- ప్రపంచంలో అతిపెద్ద గిరిజన పండుగ మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర....



మేడారం అభివృద్ధికి సంబంధించిన పనులు వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.


మిగితా 7లో...


## భారత్‌తో సంబంధం ప్రత్యేకమైనది



రష్యా నుంచి చమురు కొనుగోలు, అమెరికా వస్తువులను తన మార్కెట్‌లోకి అనుమతించేందుకు నిరాకరించడం, చైనాతో స్నేహ సంబంధాలను కొనసాగించడం వంటి భారత్ చర్యలు అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్‌ను ఆగ్రహానికి గురి చేస్తున్న విషయం తెలిసిందే. భారత్‌ను చైనాకు కోల్పోయామంటూ ఆయన తాజాగా తన ట్రూత్ సోషల్ వేదికలో వ్యాఖ్యానించారు. అయితే ఇప్పుడు వీటన్నింటికీ భిన్నంగా ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో పాత్రికేయులతో ముచ్చటిస్తూ భారత్, అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉన్నదని చెప్పారు. ఈ సంబంధాలకు విఘాతం కలుగుతుందంటూ వచ్చిన వార్తలను ఆయన తోసిపుచ్చారు. 'విచారించాల్సిన అవసరమే లేదు. కొన్ని సందర్భానుసారంగా అలా జరిగిపోతూ ఉంటాయి' అని ట్రంప్ తెలిపారు. ప్రధానితో తన వ్యక్తిగత బంధం చెక్కుచెదరకుండా అలాగే ఉండిపోతుందని చిరునవ్వుతో అన్నారు. 'మోడీతో నా స్నేహం ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. ఆయన చాలా గొప్ప ప్రధాని. గొప్ప వ్యక్తి. మేము ఎప్పుడూ స్నేహితులమే. అయితే ఆయన ప్రస్తుతం చేస్తున్న పని నాకు నచ్చడం లేదు' అని చెప్పుకొచ్చారు. ట్రంప్ వ్యాఖ్యల వీడియో క్లిప్పింగ్ వెలుగు చూడగానే మోడీ వెంటనే దానిని తన ఎక్స్ ఖాతాలో కోట్ చేశారు. మాస్కో నుంచి భారత్ నిరంతరం చమురును కొనుగోలు చేస్తుండడంపై ట్రంప్ మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురును కొనుగోలు చేయడం నన్ను ఎంతగానో అసంతృప్తికి గురిచేసింది. ఆ విషయాన్ని వారికి తెలియజేశాను. మేము భారత్‌పై భారీ సుంకాన్ని విధించాం. యాభై శాతం టారిఫ్%౫%చాలా ఎక్కువ సుంకం. మోడీతో నేను బాగానే ఉంటున్నాను. ఆయన చాలా గొప్ప వ్యక్తి. కొన్ని నెలల క్రితం ఇక్కడికి వచ్చారు' అని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ స్పందిస్తూ ఆయన అభిప్రాయాలను, తమ సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను గౌరవిస్తానని తెలిపారు. భారత్, అమెరికా దేశాలు సానుకూలమైన, ముందుచూపుతో కూడిన సమగ్ర, అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని మోడీ చెప్పారు.

## హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది

- గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన...
- నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి...

రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మహానగరాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.




మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్వాసితులు అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. గోదావరి తాగునీటి సరఫరా పథకం, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నింపడం ద్వారా మూసీ నది పునరుజ్జీవం పథకానికి గండిపేట వద్ద ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దాదాపు 7,360 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో చేపట్టే ఈ ప్రాజెక్టు కోసం గోదావరి నది నుంచి 20 టీఎంసీ నీటిని తరలించడం ప్రధానం కాగా, అందులో జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 17.50 టీఎంసీల నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను నింపడం, మరో 2.50 టీఎంసీల జలాలను మూసీ నది పునరుజ్జీవనానికి కేటాయించడానికి ఉద్దేశించిన ప్రాజెక్టు ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గోదావరి జలాలను తరలించే ఈ గొప్ప కార్యక్రమం ద్వారా జంట నగరాల తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా మూసీ కాలుష్యాన్ని నివారించి నల్గొండ జిల్లా ప్రజలకు విముక్తి కల్పిస్తాం. నగరానికి ప్రతి ఏటా 3 శాతం ప్రజలు వలసలు పెరుగుతున్నాయి. నగరం కోటిన్నర జనాభాకు పెరుగుతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగా భవిష్యత్తు ప్రణాళికలు అవసరం. పెరుగుతున్న నగర అవసరాల మేరకు కృష్ణా జలాలు కూడా సరిపోవని అనుకున్నప్పుడు గోదావరి జలాలను తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో
## పాల్గొన్న జిల్లా కలెక్టర్




కరీంనగర్ నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, డిఫ్‌ఎ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, తెలంగాణ అమర వీరుల స్థూపం మీదుగా రాజీవ్ చౌక్ కరీ ముల్లాషా దర్గా వరకు ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్దకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు ప్రసంగిస్తూ మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని అన్నారు. హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్ లను కాపాడటంలో ఎప్పుడూ తెలంగాణ ముందుంటుందన్నారు. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, పలువురు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌పై 800కు పైగా డ్రోన్లు, డెకోయ్‌లతో రష్యా ఎటాక్..



రష్యా ఆదివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. యుద్ధం మొదలయినప్పటి నుంచి ఇదే అతి పెద్ద వైమానిక దాడి అంటున్నారు. ఈ దాడిలో కనీసం ఇద్దరు చనిపోగా, కీలకమైన ప్రభుత్వ భవనాల కప్పు నుంచి పొంగలు లేస్తున్నాయి. రష్యా 805 డ్రోన్లు, డెకోయ్‌లతో ఈ దాడి చేసిందని అధికారులు తెలిపారు. అంతేకాక రష్యా 13 వివిధ రకాల క్షిపణులను కూడా ప్రయోగించింది. కాగా ఉక్రెయిన్ 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను కూల్చేసింది. కాగా దాడిలో ఇద్దరు చనిపోయారని, 15 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్ 'భరోసా దళం'గా దళాలను మోహరిస్తామని 26 ఉక్రెయిన మిత్ర దేశాలు ప్రతిజ్ఞ చేసిన తర్వాత, యుద్ధాన్ని ఆపమని యూరోపియన్ నాయకులు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచిన తర్వాత ఈ దాడి జరిగిందన్నది గమనార్హం. ఇదిలావుండగా శాంతి ఒప్పందం కోసం పుతిన్‌తో చర్చలు జరుపుతానని, కలుస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు రష్యా మీద ఆంక్షలు విధించాలని కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బుడిగే జహంగీర్ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 08 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురువన్న పేట గ్రామానికి చెందిన వర్గంటి ఎల్లమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన సీనియర్ నాయకుడు బుడిగే జహంగీర్ గౌడ్ తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుది శ్వాస ఉన్నంతవరకు బీఆర్ఎస్ లోనే కొనసాగుతా" వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 (మన వార్త ప్రతినిధి )** పాల్వంచలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేత వనమా వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ, తన రాజకీయ జీవితం అంతా బీఆర్ఎస్ లో సాగుతుందని స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతూ "మా నాయకులు కేసీఆర్ , కేటీఆర్ రే నాకు ఆదర్శం. నేను బీజేపీలో చేరతానని కొందరు చేస్తున్న దుష్ప్రచారాలు, నా మీద బురదజల్లే ప్రయత్నాలు పూర్తిగా అసత్యం. అలాంటి మాటలకు ఏమాత్రం విలువ లేదు. నన్ను, నా కుటుంబాన్ని కించపరచే ఉద్దేశంతోనే ఆవిధమైన ప్రచారాలు చేస్తున్నారు" అని అన్నారు. తనకు ఎల్లప్పుడూ కేసీఆర్ గౌరవం ఇస్తారని పేర్కొంటూ, "మేము కేసీఆర్ తోనే ఉంటాం. నేను నా శ్వాస ఉన్నంతవరకు బీఆర్ఎస్ లోనే కొనసాగుతాను. పార్టీకి, నాయకత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

## సుజాతనగర్ రైతుల ఆవేదన- ఎరువుల కోసం క్యూల్లో తిప్పలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 6( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లో రైతులు మరోసారి ఎరువుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల సీజన్ ప్రారంభమైనా యూరియా ఎరువులు సమయానికి అందక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన ఎరువుల బస్తాలు దొరక్కపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూల్లో నిలబడాల్సిన పరిస్థితి రైతన్నలకు ఎదురైంది. రైతులు చెబుతున్నదేమంటే "పూర్వంలోనూ కాంగ్రెస్ పాలనలో ఇలాగే ఎరువుల కోసం తిప్పలు పడ్డాం. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పరిస్థితి మారలేదు. మళ్లీ అదే దుస్థితి మాకెదురైంది" అని. రైతులకు మద్దతుగా ఉండాల్సిన ప్రభుత్వం కనీసం ఎరువులు సమయానికి అందించలేకపోవడం దురదృష్టకరమని వారు వాపోతున్నారు. రేవంత్ పాలనలో రైతులు మళ్లీ చావు బతుకుల మధ్య గడుపుతున్నారని, ప్రభుత్వం వాగ్దానాలు చేసి అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంటల ఉత్పత్తికి ప్రాణాధారం అయిన ఎరువులు అందకపోవడంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయి. రైతులు డిమాండ్ చేస్తూ "ప్రభుత్వం వెంటనే ఎరువుల సరఫరా పెంచి రైతుల సమస్యలు పరిష్కరించాలి. లేకపోతే ఉద్యమాలు తప్పవు" అని హెచ్చరిస్తున్నారు. చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రజలు కూడా మండిపడుతున్నారు. రైతులకు అండగా నిలుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు మరచిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా : చంద్రగిరి అపర్ణ



**భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షురాలిగా చంద్రగిరి అపర్ణ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని టీజేఎంయూ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ప్రకటించారు. ఈరోజు నుండే ఆమె నియామకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి అపర్ణ మాట్లాడుతూ "నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన టీజేఎంయూ రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. సంఘ బలోపేతం కోసం నా శక్తివంచనలేకుండా కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే టీజేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ కూడా చంద్రగిరి అపర్ణకు అభినందనలు తెలిపారు. ఆమె నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు ధర్నా రస్తారోకో చేయడంతో భారీగా నిలిచిపోయిన వాహనాలు



**చేగుంట సెప్టెంబర్ 8( మన వార్త (ప్రతినిధి)** యూరియా కొరత తీర్చాలంటూ రైతులు రోడ్డెక్కారు. మూడు రోజులుగా యూరియా లేకపోవడంతో ఆగ్రహం చెందిన రైతులు చేగుంట గాంధీ చౌరస్తా సోమవారం రాస్తారోకో నిర్వహించారు. మూడు రోజుల క్రితం 440 బస్తాల యూరియా రావడంతో కొంత మంది రైతులకు మాత్రమే పంపిణీ చేశారు. మిగతా రైతులు ఈరోజు చేగుంటకు యూరియా వస్తుందని తెలుసుకొని తెల్లవారుజామున మూడు గంటల నుంచి టోకెన్ల కోసం రైతు వేదిక వద్దకు చేరుకున్నారు. యూరియా రావడం లేదని తెలుసుకున్న అన్నదాతలు ఆగ్రహించి గాంధీ చౌరస్తా వద్ద చేరుకున్నారు. ప్రధాన కూడలి వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అరగంట పాటు రాస్తారోకో చేయడంతో మెదక్ అటు హైదరాబాద్, ఇటు నిజామాబాద్ వైపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి రాస్తారోకో వద్దకు వచ్చి రైతులతో మాట్లాడారు. తమకు యూరియా వచ్చేవరకు రాస్తారోకో విరమించేది లేదని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. 550 బస్తాల యూరియా వస్తే 400 బస్తాలకు మాత్రమే టోకెన్లు ఇచ్చారని మిగతా యూరియా అధిక ధరలకు అమ్ముకుంటున్నారని రైతులు వాపోయారు, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి మంగళవారం యూరియా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

## కొత్తగూడెం టీజేఎంయూ నియోజకవర్గ అధ్యక్షురాలిగా చంద్రగిరి అపర్ణ




**-వనమా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్న అపర్ణ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,సెప్టెంబర్ 8 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజేఎంయూ నియోజకవర్గ అధ్యక్షురాలిగా చంద్రగిరి అపర్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అపర్ణ మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "టీజేఎంయూ బలోపేతానికి యువ నాయకత్వం ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం. అపర్ణ నియామకం జర్నలిస్టు సంఘ అభివృద్ధికి, జర్నలిస్టుల హక్కుల సాధనకు దోహదం చేస్తుంది" అని అభినందించారు. అలాగే ఆయన సంఘ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు నాయకత్వం వహించాలని సూచించారు. చంద్రగిరి అపర్ణ మాట్లాడుతూ, "తనపై ఉంచిన విశ్వాసానికి ధన్యవాదాలు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను. సంఘం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, స్థానిక నాయకులు పాల్గొని అపర్ణను అభినందించరు

## సింగభూపాలెంలో తీటల శాంతమ్మకు కన్నీటి నివాళి

**-కుటుంబాన్ని పరామర్శించిన మాజీఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 (మన వార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తీటల భాస్కరరావు తల్లి తీటల శాంతమ్మ సింగభూపాలెం లో తన నివాస గృహంలో అకాల మరణం చెందారు. ఆమె మృతవార్త తెలిసిన



వెంటనే కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ఇంటికి వెళ్లి పర్వదేవ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. తీటల శాంతమ్మ మృతదేహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంతాప కార్యక్రమంలో బురుగు ఇస్తరయ్య, డాక్టర్ సాంబశివరావు, చిట్లూరి సుధీర్ కుమార్, ఒర్సు ఉపేందర్, చప్పిడి చిట్టి బాబు, బీఎస్ ప్రసాద్, మంద దేవాదాస్, నల్ల వెల్లి ఏసు రత్నం, నందు, నూరి కపిల్ తదితరులు పాల్గొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నకిలీ మద్యం మాఫియా -ప్రజల ఆరోగ్యానికి పెను ముప్పు




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 8 మన వార్త** :వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వ మద్యం దుకాణాలు మూసివేయబడటంతో, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నకిలీ మద్యం మాఫియా చలామణి పెరిగింది. అసలు మద్యం బాటిళ్లు, లేబుల్స్, సీల్‌లను కాపీ చేస్తూ మార్కెట్లో విపరీతంగా డూప్లికేట్ మద్యం సరఫరా చేస్తున్నారు. ఈ నకిలీ మద్యం కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎలా తయారవుతోంది నకిలీ మద్యం. ఖాళీ బాటిళ్లు సేకరించి మళ్లీ నింపుతున్నారు. డూప్లికేట్ లేబుల్స్, క్యూఆర్ కోడ్‌లు ముద్రించి సీల్ చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో తయారు చేసిన కెమికల్స్, రైస్ బీర్ స్పిరిట్స్ కలిపి విస్కీ, బ్రాండీ పేర్లతో విక్రయిస్తున్నారు. ఆరోగ్యానికి ముప్పు నకిలీ మద్యం సేవించడం వల్ల చూపు మందగించడం లేదా అంధత్వం గుండె జబ్బులు, కాలేయ సమస్యలు వాంతులు, మూర్ఛ చివరికి ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశం ఉంది. క్యూఆర్ కోడ్ మోసం ప్రభుత్వ అనుమతి ఉన్న తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ బాటిళ్లపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే బ్రాండ్, ఎంఎల్ఎస్, తయారీ తేదీ వంటి వివరాలు రావాలి. కానీ నకిలీ బాటిళ్లపై స్కాన్ చేస్తే కేవలం "క్యూఆర్ కోడ్ / " డేటా మ్యాట్రిక్స్ "అనే ఫలితం మాత్రమే వస్తోంది. ఇది నకిలీ మద్యం గుర్తించడానికి ప్రధాన సూచనగా మారింది. ఎక్సైజ్ శాఖ తరచుగా తనిఖీలు నిర్వహించి డూప్లికేట్ మద్యం యూనిట్లను బస్ట్ చేస్తోంది. ప్రత్యేక ఫ్లైయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. నకిలీ మద్యం తయారీదారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అయినప్పటికీ, ఏకంగా మద్యం షాప్ లలోనే కల్తీ మద్యం వ్యాపారం ఆగక ఏరులై పారుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ మద్యం వ్యాపారులపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బోరన్న గుడి నిర్వాహకుల చేత డాక్టర్ నర్ల సురేష్ సన్మానం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :** అల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారంలో ఉన్న ప్రాచీన బోరన్న గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ నర్ల సురేష్ ఘనంగా సన్మానించబడ్డారు. ఆలయ నిర్వాహకులు ఆయనను సత్కరించి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సమాజ సేవకు చేస్తున్న సహకారాన్ని అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ. డాక్టర్ నర్ల సురేష్ ఎల్లప్పుడూ ఆలయానికి తనవంతు సహకారం అందిస్తారు. సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, గౌరవ డాక్టరేట్ సాధించడం మాకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ. బోరన్న గుడి అతి పురాతనమైనది. ఇక్కడ గణనాథుడు తల్లిదండ్రులే విశ్వమని భావింపజేస్తాడు. వారు చుట్టూ ప్రదక్షిణ చేసి వరాలందుకున్నట్లే, మన పుట్టిన ఊరే మనకు పుణ్యక్షేత్రం. మనలో ఎవరికి కష్టం వచ్చినా ముందుండి సహాయం చేస్తే భగవంతుడు సంతోషిస్తాడు, మనల్ని సంతోషపెడతాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, రామ్, శ్యామ్, వెంకటేష్, జితేందర్, శ్రీనివాస్ తదితర ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రశాంత నిమజ్జనానికి కృతజ్ఞతలు...




**జహీరాబాద్, సెప్టెంబర్ 8 (మన వార్త):** వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకున్నందుకు జహీరాబాద్ డివిజన్ పోలీస్ శాఖ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, విజయవంతం కావడానికి సహకరించిన జహీరాబాద్ పట్టణ ప్రజలకు, గణేశ్ మండపాల కమిటి సభ్యులకు, సార్వజనిక్ ఉత్సవ కమిటీ కి, నిమజ్జనం సాఫీగా జరగడానికి అవసరమైన సహాయ సౌకర్యాలు అందించిన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులకు జహీరాబాద్ డివిజన పోలీసు శాఖ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ ఆధ్వర్యంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు, ఎస్ఐ లు కె వినయ్ కుమార్, యం కాశీనాథ్, రాజేందర్ రెడ్డి, నరేష్ లు తమ సిబ్బందితో కలిసి నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి వనమా



**-33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 8 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును పాత పాల్వంచ వారి నివాసంలో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్ల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లాస్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను వనమా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నా 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ స్టాప్ రిపోర్టర్లు మన వార్త జె ఫాల్గుణ, నవశకం సతీష్ ,మన ప్రజా పక్షం అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కౌకూర్‌లో డ్రైనేజ్ సమస్యపై ఎమ్మెల్యే దృష్టికి కాలనీ వాసులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్‌లోని ఓం శ్రీ, గ్రీన్‌వుడ్, ఏఆర్‌కే మజెస్టిక్ కాలనీల వాసులు ఎన్నో రోజులుగా ఇబ్బందులు



పడుతున్న డ్రైనేజ్ సమస్యను బిఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ యాదవ్ సమక్షంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసులు డ్రైనేజ్ సమస్య తీవ్రమై ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిని ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ యాదవ్, తిరుపతిరావు, హనుమాన్ చారి, సతీష్ కుమార్, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణిలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదు

**- మొయినాబాద్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి...**



**మొయినాబాద్ సెప్టెంబర్ 08:మన వార్త ప్రతినిధి**

రైతులకు సకాలంలో ఇవ్వాల్సిన యూరియా రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు మొయినాబాద్ మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి సోమవారం మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు, యూరియా కోసం రైతులు తీవ్ర అవస్థలు ప్రతిరోజు పడుతున్నారని నెల రోజులకు పైగా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులని ఆదుకోవాలని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమ యోధుడు విలియమ్స్ కి నివాళి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :**తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ గడ్డ ముద్దుబిడ్డ విలియమ్స్ (86 సంవత్సరాలు) సోమవారం తెల్లవారు జామున ఆదర్శనగర్, బొలారంలో కన్నుమూశారు. విలియమ్స్ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ వద్ద జరిగిన కాల్పుల సమయంలో తెలంగాణ అమరవీరుల వస్తువులు, గుర్తులను సేకరించి, అమరవీరుల స్థూపం నిర్మాణ సమయంలో వాటిని అక్కడ ఉంచి తెలంగాణ పోరాటానికి చిరస్మరణీయ స్ఫూర్తిగా నిలిచారు. ఆయన మరణవార్త తెలిసి తెలంగాణ వి. ప్రకాష్, విమలక్క, రమేష్ దాస్, ఉద్యమకారులు మురుగేష్, శోభన్ బాబు, ఉద్యమకారిణి నంది నిర్మలారెడ్డి తదితరులు ఆదర్శ్ నగర్ లోని ఆయన నివాసానికి చేరుకొని, పార్థివదేహానికి పూలమాలలు అర్పించి ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు, జేఏసీ సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, జీవకన్, మహేష్ చెలిమెల, వెంకటేష్ యాదవ్, నరేష్, ఢిల్లీ పరమేష్, శోభన్, సి.ఎల్. యాదగిరి, ఆర్.పి.ఎఫ్. యాదగిరి తదితరులు నివాసానికి విచ్చేసి నివాళులు అర్పించారు. జోహార్ తెలంగాణ ఉద్యమ నాయకుడా తెలంగాణ విలియమ్స్ జోహార్ అని నినాదాలు చేశారు.

# లక్ష్మమ్మ ఎంక్లేవ్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేను కలిసిన కాలనీ వాసులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :**మచ్చ బొల్లారం 133 డివిజన్ తుర్కపల్లి బొల్లారంలోని లక్ష్మమ్మ ఎంక్లేవ్ కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెలిమెల మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ విస్తరణ అత్యవసరమని వాసులు తెలియజేయగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జావీద్, కాలనీ వాసులు గోపాల్, జైపాల్ రెడ్డి, రమణ, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రాజేష్, సత్యనారాయణ, పాండే తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల కోసం ధర్నా



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ నిరసన జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు పెన్షన్లు రూ.4000 నుండి రూ.6000కి, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికుల పెన్షన్లు రూ.2000 నుండి రూ.4000కి పెంచుతామని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఆ వాగ్దానం నెరవేర్చలేదని నాయకులు మండిపడ్డారు. కొత్త పెన్షన్ దరఖాస్తులు 5-6 సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వికలాంగులకు 5 శాతం కోటా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వాలని, పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ధర్నాలో 25 డైమండ్స్ పైగా పాల్గొన్నారు. ఈ ధర్నాను వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులతో కలిసి నిర్వహించారు. ఎం.ఆర్.పి.ఎస్ మరియు జలమండలి నాయకులు ఎన్.వై. అశోక్, బచ్చలికూర స్వామి, సురేష్ పాటలతో ధర్నాకు మరింత ఊపు తెచ్చారు. తరువాత జిల్లా అధికారి ఏ.ఓ. రామ్మోహన్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్ మాదిగ, జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షుడు పంగ, టిడిపి సీనియర్ నాయకులు బత్తిని నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రనేయ్ మాదిగ, పర్మేశ్, పర్శురామ్, శివకుమార్, బలనరసింహ, రామకృష్ణ, అంజి, శేఖర్, కృష్ణ, రసమల యాదగిరి, వి.హెచ్.పి.ఎస్ నాయకులు నర్సింహ, వై. రాము, లక్ష్మి, షైఖ్ షబానా, రజిత, గోపమ్మ, జ్యోతి, అల్లజీ వెంకటస్వామి, శైలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్, హెూటల్స్ మిర్చి సెంటర్లలో డొమెస్టిక్ సిలిండర్ వాడకం ఆందోళనకరం




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :**మల్కాజ్గిరి పరిధిలోని పలు మిర్చి సెంటర్లు, హెూటళ్లు,ఫాస్ట్‌ఫుడ్ స్టాల్స్ తమ వంటకాల్లో డొమెస్టిక్ (సబ్సిడీ) గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఇది గ్యాస్ డిపార్టుమెంట్ నిబంధనలకు విరుద్ధం కావడంతో పాటు, భద్రతా పరమైన ప్రమాదాలు కూడా కలిగించే అవకాశం ఉంది. ప్రభుత్వం గృహ అవసరాల కోసం మాత్రమే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అనుమతించింది. అయితే వ్యాపార ప్రయోజనాల కోసం వీటిని వాడటం చట్టరీత్యా నేరం. చిన్న గదుల్లో, సన్నని ప్రదేశాల్లో, భద్రతా ప్రమాణాలు పాటించకుండానే వంట జరుగుతుండటంతో ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశముంది. స్థానికులు పలువురు చెబుతూ. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నందువల్లే వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారు. ఈ విధానం కొనసాగితే ఒక పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది అన్నారు. సివిల్ సప్లైస్, ఫైర్, పోలీస్ శాఖలు సంయుక్తంగా తనిఖీలు చేసి, డొమెస్టిక్ సిలిండర్ల వాణిజ్య వినియోగం నిలిపివేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం వెంటనే ప్రత్యేక దాడులు నిర్వహించి, వాణిజ్య సిలిండర్లు తప్పనిసరి చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# స్థానిక సంస్థలో బీసీ రిజర్వేషన్లు సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళ్తాం



**-కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మహేందర్ ముదిరాజ్...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 08:మన వార్త ప్రతినిధి** రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం వెళుతుందని ఫిషర్ మెన్ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మహేందర్ ముదిరాజ్ దీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ ల పట్ల చిత్తశుద్ధితో ఉందని ఎన్ని కుట్రలు చేసిన బీసీల రిజర్వేషన్లని సాధిస్తామని రానున్న రోజుల్లో కచ్చితంగా బీసీలు రాజకీయంగా ఎదుగుతారని, ఇది ప్రజా ప్రభుత్వమని అన్ని కులాలకు సమన్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అలాగే బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ విజయ జెండా ఎగురవేయాలన్నారు.

# జీవో 99 సవరణపై ఎమ్మెల్యే కలిసిన జాతీయ మాల మహానాడు ప్రతినిధులు



**మేడ్చల్ మల్కాజిగిరి, సెప్టెంబర్ 8 మన వార్త :**జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్రం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధులు మల్కాజిగిరి నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవో 99 సవరణ అవసరాన్ని వివరించారు. రోస్టర్ విధానంలో ఏర్పడుతున్న అసమానతలు, ముఖ్యంగా ఎస్సీ కులాల్లోని వివిధ వర్గాలకు జరుగుతున్న అన్యాయం గురించి ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. జీవో 99 సవరణ ద్వారా ఎస్సీ వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా చర్యలు తీసుకోవాలని, రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సంబంధిత స్థాయిలో సమస్యను ప్రస్తావించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ పరశురాములు, ఎస్సి/ఎస్టి(పిఓఏ)యాక్ట్ మెంబర్ శరణగిరి, ఆంజనేయులు, మురళి, నాగరాజు, సతీష్, తిరుపతయ్య, రాజేంద్రప్రసాద్, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగా ఉంటా



**-మొయినాబాద్ పిఏసీఎస్ మాజీ చైర్మన్ పాటి జగన్మోహన్ రెడ్డి....**

**మొయినాబాద్ సెప్టెంబర్ 08: మన వార్త ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతుగా ప్రోత్సాహం నిరంతరం ఉంటుందని వారికి ఎప్పుడు అండగా ఉంటానని మొయినాబాద్ పిఎస్సిఎస్ మాజీ చైర్మన్ పాటి జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో షూస్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారికి అవసరమైన సామాగ్రిని కూడా అందజేస్తానని అలాగే పాఠశాల అభివృద్ధి కోసం తన వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు మరియు పాఠశాల అవార్డు ఆవరణలో ఉన్న చెత్తను పిచ్చి మొక్కలను డోజర్ సహాయంతో చదును చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు ఉమాదేవి,అలివేలు, బిబి అజ్ర,గ్రామస్తులు వీరారెడ్డి, ఓం రెడ్డి,రాజేందర్ రెడ్డి, శంకర్, మల్లేష్,నిజాం, జనార్దన్ రెడ్డి, నరసింహ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం..




**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త (ప్రతినిధి):** జమ్మికుంట మండలం కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు సోమవారం శాలువాలతో సన్మానించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ప్రకృతి ప్రేమికుడు గుడిమిల్ల బలరాం ప్రధానోపాధ్యాయులకు మరియు తోటి ఉపాధ్యాయులకు ఆక్సీజన్ ప్లాంట్స్ అందజేస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయిలో ఉత్త ఉపాధ్యాయుడిగా ఎన్నికైనందుకు ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు దబ్బేట రవీందర్ ను సన్మానించారు. శనివారం జమ్మికుంట లోని ఒక ఫంక్షన్ హాలులో ఎమ్మార్వో, మండల విద్యాధికారి మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఈరోజు కోరపల్లి పాఠశాలలో ఉత్త ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయినా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ ను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈసందర్భంగా సీనియర్ ఉపాధ్యాయుడు బలరాం మాట్లాడుతూ మా పాఠశాల నుండి రవీందర్ సార్ ను ఎన్నిక చేసినందుకు మండల విద్యాధి కారిని మంతిని హేమలత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రవీందర్ ఇంకా ఎన్నో అవార్డ్స్ తీసుకోవాలని ఆకాంక్షిచారు. అవార్డు గ్రహీత రవీందర్ మాట్లాడుతూ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డుతో ఇంకా నా బుజస్కొందాల పై బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.రవీందర్ ,గుడిమిల్ల బలరాం, ఎస్.కుమారి, స్పందన మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన...**

**కరీంనగర్,సెప్టెంబర్,08( మన వార్త (ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ జిల్లా కంచుకోట అనీ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్కు కంచుకోట అని ముఖ్యమంత్రి తెలిపారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి స్వగృహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు. అన్ని అంశాలను ముఖ్యమంత్రి సావధానంగా విన్నారు. కరీంనగర్ ప్రజలు పార్టీ క్యాడర్ తో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మమేకమవుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని రాజేందర్ రావు వివరించారు. అదేవిధంగా కరీంనగర్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయనీ నగరంలో దాదాపు అన్ని మండపాలం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించానని ముఖ్యమంత్రితో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల ఉచిత విద్యుత్తును వినాయక మండపాలకు అందించడం రాష్ట్ర చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందని తెలిపారు. ఉచిత విద్యుత్ అంశం రాష్ట్ర ప్రభుత్వానికి మంచి మైలేజ్ ఇచ్చిందని ప్రజల్లోనూ మంచి గుర్తింపు వచ్చిందని వివరించారు. రాబోయే దసరా ఉత్సవాలను కూడా ప్రత్యేకంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా చర్యలు తీసుకుంటామని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల కష్టసుఖాల్లో నిత్యం మమేకం అవుతున్నాననీ ప్రజల కూడా ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకుంటున్నారని, ప్రజల సహకారం కూడా మర్చిపోలేనని ముఖ్యమంత్రికి వివరించారు. ఒక ప్రణాళిక ప్రకారం స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కష్టపడి పని చేస్తున్నామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్తను సన్నద్ధం చేస్తున్నామని వివరించారు. మీ యొక్క ఆశీర్వాదంతో కరీంనగర్లో ముందుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని రాజేందర్ రావు ముఖ్యమంత్రితో చెప్పారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా పై ప్రత్యేకంగా పోస్టర్లు ముద్రించి ప్రజలకు అవగాహన కల్పించామనీ, ప్రజల నుంచి కూడా మంచి సానుకూల స్పందన వ్యక్తం అయిందని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. అన్ని విషయాలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రాజేందర్రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కరీంనగర్లో కష్టపడి పని చేయండి.. పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి.. అని వెన్నుతట్టి ముఖ్యమంత్రి చెప్పారు. కరీంనగర్ అభివృద్ధి లక్ష్యంగా తాను ముందుండి ప్రత్యేక దృష్టి పెడతానని పేద ప్రజలకు అండగా ఉంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కరీంనగర్లో గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా సాగాయని అధికారులు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని రాజేంద్ర రావు ఆనందం వ్యక్తం చేశారు. మంచి ప్రణాళిక తో ముందుకు వెళ్తున్న రాజేందర్రావుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇదేవిధంగా ముందుకెళ్తూ కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి సూచించారు. కరీంనగర్ నగర అభివృద్ధిపై సైతం ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి కోరగా సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన సైతం మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కరీంనగర్ను తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామనీ, త్వరలోనే కరీంనగర్ కు వస్తానని రాజేందర్రావుతో ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## యూరియా పంపిణీ సాఫీగా జరగాలి...

**–అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఆర్డీవో జయచంద్ర రెడ్డి...**

**చేగుంట సెప్టెంబర్ 8(మన వార్తా (ప్రతినిధి )** చేగుంట మండలంలో రైతులు యూరియా కోసం తరచూ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సోమవారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తో కలిసి స్థానికతహసిల్దార్ కార్యాలయంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు యూరియా సాఫీగా పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ చేగుంట మండలానికి పంపిణీ చేయవలసిన యూరియాలో ఇప్పటికే 400 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా పంపిణీ చేయడం జరిగిందని ఇక్కడి రైతులకు సరిపోనందున అదనంగా సరఫరా చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, యూరియా పంపిణీ కార్యక్రమం చేగుంటలో సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ లకు ఆర్డిఓ జయచంద్రారెడ్డి సూచించారు.



## కలకొండ గ్రామానికి బస్సు సౌకర్యం కోసం డి.ఎం.కు వినతిపత్రంఇచ్చినచింతపల్లి వెంకటయ్య గౌడ్



**సెప్టెంబర్ 08 మన వార్త ప్రతినిధి** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ఇట్టి విషయం కలకొండ గ్రామ యువరైతు చింతపల్లి వెంకటయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఈరోజు మర్యాదపూర్వకంగా డి.ఎం. ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి డి.ఎం.తో మాట్లాడడం జరిగిందని అందులో భాగంగా డీ.ఎం. ను కలవడం జరిగిందని డి.ఎం. స్పందించి తప్పకుండా కలకొండ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పడం జరిగిందని చింతపల్లి వెంకటయ్య గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ చింతపల్లి వెంకటయ్య గౌడ్. గొర్రె హనుమంత్ రెడ్డి. సుమన్ గౌడ్. కృష్ణ.జబ్బార్. యాదయ్య. కలకొండ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

## ఈ నెల 11నుంచి రాజస్థాన్ జోధ్ పూర్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు



**– జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు...**

**– దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం....**

**జమ్మికుంట/హుజురాబాద్, సెప్టెంబర్ 08( మన వార్త (ప్రతినిధి):** జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈ నెల 11, 12, 13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపురావు తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని సోమవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం–మారుతున్న పరిస్థితులు–సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్–ఎల్లో జర్నలిజం–తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ–మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత–పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారన్నారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారనిచెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

## కందికట్కూర్ పాఠశాలలో కథల పోటీలతో అక్షరాస్యత దినోత్సవం




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 08 (మన వార్తా (ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రైలు బడి (ఎస్సీ కాలనీ) పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాస్యత ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనవోజు రాజు,అంగన్వాడీ టీచర్ లక్ష్మి,విద్యార్థినులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కష్టాలు

**– రెండు రోజుల్లో న్యాయం చేయకపోతే ఆందోళనలు ఉధృతం...**

**– ప్రభుత్వాల తీరుపై రైతులతో కలిసి నిరసన...**

**– మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్..**

**దేవరకద్ర,సెప్టెంబర్08(మన వార్త (ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలకు యూరియా కష్టాలను తెచ్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిని పక్కల పెట్టి గొప్పలు చెప్పుకోవడం సరైనది కాదని మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో సోమవారం నాడు మండలంలోని రైతులతో కలిసి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల దుకాణం ముందు బిఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో వ్యవసాయంతో పచ్చబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ యూరియా కష్టాలను తీసుకువచ్చి రైతులను అరిగోస పెట్టడం సరైనది కాదని విమర్శించారు. ఎరువుల దుకాణాలలో ఒక్కో రైతును 15 రోజుల తరబడి నిలబెట్టించి ఇబ్బందులు పెట్టడం కాంగ్రెస్ సాధ్యమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హయాంలో నియోజకవర్గంలో ఏ మండలంలో యూరియా కొరత రాలేదని,ఇప్పుడెందుకు కనీస అవగాహన లేకుండా పోయిందన్నారు. కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా పై సాకులు చెబుతూ రైతులను మభ్యపెట్టడం సరైనది కాదని గుర్తు చేశారు. ఓటీపీలోస్తెనే యూరియాను ఇస్తాం అనడం మంచి పద్ధతి కాదన్నారు. ఓటిపి దగ్గర ఐదు ఐదు నిమిషాల సమయం పడుతుందని,సిగ్నల్స్ రాకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. వ్యవసాయ అధికారులు జిల్లా కలెక్టర్ ను సంప్రదించి రైతులకు యూరియా కష్టాలు రానివ్వకుండా ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని సూచించారు. లేకపోతే రైతులతో ఆందోళనల ఉధృతం,నిరసనలు ఖాయమని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసనలు తెలిపి తహశీల్దార్ జేకె మోహన్ కి రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిట్లు యాదగిరి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,మాజీ సర్పంచులు విజయేందర్ రెడ్డి, రామన్పాడ్ కురుమూర్తి,శివ శంకర్,శ్రీనివాసులు,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,మదనాపురం బిఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ,మాజీ మార్కెట్ డైరెక్టర్లు దేశి వెంకటేష్ యాదవ్,నక్క సత్యం,నాయకులు కోట్ల తిరుపతయ్య,కొత్తపల్లి మాసన్న,రమేష్,అచుతా రెడ్డి,శ్రీనివాసులు,మల్లేష్,శాంత మూర్తి,ఆయా గ్రామాల నాయకులు,మండలంలోని రైతులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో ఆనంద్



**నార్సింగి సెప్టెంబర్ 8( మన వార్తా ప్రతినిధి)** రాష్ట్ర ఎన్నికల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల గురించి మండలం లోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సోమవారం ఎంపీడీఓ ఆనంద్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆనంద్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 5 ఎంపీటీసీ స్థానాలకు నార్సింగి పట్టణ కేంద్రం లో రెండు, నర్సంపల్లి, పెద్ద తాండా, వల్లూరు, భీం రావు పల్లి కలిపి ఒక ఎంపీటీసీ స్థానం, శేరిపల్లి ఒకటి, జప్తి శివునూరు, శంఖాపూర్, శంఖాపూర్ తాండా, ఒకటి అని తెలిపారు. పట్టణ కేంద్రంలో 5727 ఓటర్లు ఉ ండగా, మండల వ్యాప్తంగా 13401 ఓట్లు ఉన్నాయి. అందుకు గాను 31 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేస్తున్నామని అందులో పట్టణ కేంద్రంలో 14 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని తెలిపారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల పై ఎలాంటి అభ్యంతరాలు రానందున తుది జాబితా ను ఈ నెల 10 న గ్రామ పంచాయతీల వారిగా సంభందిత పంచాయితీ కార్యాలయాల వద్ద ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల చదువు భవిష్యత్తు కోసం వెంటనే ఉపాధ్యాయులను నియమించాలి

**-విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతి...**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 08 (మన వార్తా ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు తమ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో



విద్యార్థులకు చదువు చెప్పేందుకు ఇద్దరు ఉ పాధ్యాయులను నియామకం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బత్తిని కావ్య మాట్లాడుతూ మా పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉ ండేవారు..అందులో ఒకరు బదిలీ కాగా,ప్రధానోపాధ్యాయులు ఈ నెలలో పదవీ విరమణకు సిద్ధమవుతున్నారు.ప్రస్తుతం 85 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు.కాబట్టి మా విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో 50 మంది తల్లిదండ్రులతో పాటుగా అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు బత్తిని కావ్య,కమిటీ సభ్యులు గుగ్గిళ్ళ రవలి,నక్క కాంతవ్వ,తంగళ్ళపల్లి గౌతమి,నార్ల పద్మ, బత్తుల రమ,పైడి నిర్మల,రాచకొండ అన్నపూర్ణ,అంగూరు సదాలక్ష్మి,జక్కుల లత,టేకు రేణుక,కంకణాల లాస్య,ఉరడి రజిత,గౌరవేణి జ్యోతి,హరిత,దేవరకొండ సత్యలక్ష్మి,కామారం సదాలక్ష్మి..విద్యార్థుల తల్లిదండ్రులు భూమల్ల అనిల్ కుమార్,ముత్యం శ్రీనివాస్,సింగరవేణి వెంకటేశం,బిగుళ్ల అశోక్,తాళ్లపల్లి కిషన్,గొట్టం శ్రీకాంత్,నక్క పరశు రాం,నక్క మోహన్,బిగుళ్ల రాజ్ కుమార్,బొజ్జ పరశురాం,గుగ్గిళ్ళ శ్రీకాంత్,దయ్యాల శ్రీకాంత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాలలను అణిచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




**- ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం...**

**- జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు...**

**కరీంనగర్,సెప్టెంబర్,08( మన వార్త ప్రతినిధి):** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడి ఉన్నందున ముందస్తుగా మాలలకు పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ భాగంగా ప్రభుత్వం ఖరారు చేసిన రోస్టర్ పాయింట్లలో మాలలాకు,వాటి అనుబంధ కులాలకు అన్యాయం జరుగుతుందని. జీవో 99ను సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి16 తగించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేసిందని, రోస్టర్ విధానాన్ని సవరించకుంటే రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని, మాలలును అన్ని రకాలుగా అణచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.అరెస్ట్ చేసినవారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు,నియోజకవర్గ ఇన్చార్జి లింగం కుమార్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు, గూడ కమలాకర్, కర్ర మణికంఠ, దొంత కనుకయ్య,తదితరులను అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారికి మద్దతుగా సిపిఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి సంఘీభావం తెలిపారు. జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్ ఆధ్వర్యంలో జీ ఓ 99 ను సవరించి మాలలకు న్యాయం చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో తన సహాయకుడు కి వినతిపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్ర నాయకులు దామర సత్యం, మామిడి అనిల్ కుమార్, బాబు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సై నారాయణ గౌడ్




**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 8 ( మన వార్తా ప్రతినిధి)** ఒక్కొక్క సీసీ కెమెరా వంధ మంది పోలీసులతో సమానమని ఎస్ఐ నారాయణ గౌడ్ అన్నారు సోమవారం మండలంలోని చందంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీలత స్వామి రాజ్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎస్ఐ నారాయణ గౌడ్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ గౌడ్ మాట్లాడుతూ 20వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలు తాజా మాజీ సర్పంచ్ శ్రీలత స్వామి రాజ్ తన సొంత నిధులతో పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు, ఒక్కొక్క సీసీ కెమెరా వంధ మంది పోలీసులతో సమానంగ పనిచేస్తుందని పాఠశాలలో సీసీ కెమెరాలు ఉన్నట్లయితే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయని దొంగతనాలు జరగకుండా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు ప్రభాకర్,వేణుగోపాల్, బషీర్, శివ, నాయకులు స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం...



**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ క్రీడా పోటీలలో పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో అనేక ప్రయోజనాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాల నుండి బాలికలు అండర్ 14 , 17 విభాగాలలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్, ప్రేమలత, వివిధ పాఠశాల పి టి లు పాల్గొన్నారు.

## అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం మార్పు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :**అల్వాల్ మండల ప్రజలకు ఒక ముఖ్య సమాచారం. ప్రస్తుతం ఉన్న అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం, ఫాదర్ బాలయ్య నగర్‌లోని లయోలా స్కూల్ భవనానికి మార్చబడింది.మండల పరిధిలోని ప్రజలు భవిష్యత్‌లో తమ పనుల కొరకు నూతన కార్యాలయాన్ని మాత్రమే సందర్శించవలసిందిగా తహసీల్దార్ ఎస్. రాములు తెలిపారు.ప్రజల సౌకర్యార్థం కార్యాలయం మార్పు జరిగినట్టు స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం...




**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 8 ( మన వార్తా ప్రతినిధి)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చిన్న శంకరం పేట మండలంలోని చందంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వనిత ఉత్తమ ఉ పాధ్యాయురాలుగా ఎంపిక కావడంతో ఆమెతో పాటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీలత స్వామి రాజ్ నాయకులు స్వామి, నాగరాజులు, ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీలత స్వామి రాజ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వనిత ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందడం ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయురాలు మన గ్రామంలోనిపాఠశాలలో విద్యా బోధన చేయడం విద్యార్థులు చేసుకున్న పుణ్యమని ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయురాలు పాఠశాలలో పనిచేయడం విద్యార్థులు విద్యాబోధన అభ్యసించడం అభినందనీయమన్నారు విద్యార్థులకు మొదటి గురువు తల్లి అయితే రెండవ గురువు ఉపాధ్యాయులేనని అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర అన్నారని తెలిపారు పిల్లలకు తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు జ్ఞానాన్ని ప్రసాదిస్తారని గురువులు దైవంతో సమానమని తెలిపారు, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదిగిన నాడే గురువుకు ఇచ్చే గురుదక్షిణ అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ గౌడ్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రామాలయ కమిటీ చైర్మన్ రామారావుకు సన్మానం..




**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):** అపర భద్రాద్రి ఇల్లందకుంట సీతా రామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావును తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ గా రామారావు చక్కటి సేవలు అందిస్తున్నారని భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో రామారావును భాస్కర్, నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హన్మకొండ ఆర్ ఎంపీల జిల్లా అధ్యక్షులు నాగుర్ల సంతోష్, హింగే రవీందర్ ,నాగుర్ల చిన్న వీరన్న, లోనే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



**-పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం...**

**విశ్వనాథ్ మాదిగ హనుమకొండ సెప్టెంబర్ 08(మనవార్త ప్రతినిధి):**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ వై కే విశ్వనాథ మాదిగ,జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ లు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ఈనెల 12న ఎమ్మార్వో కార్యాలయలను దిగ్బంధం చేస్తామని ఈనెల 20వ తారీఖున ఎల్బీనగర్ నుండి మొదలుకుంటే కోదాడ వరకు ఉన్న జాతీయ రహదారిని దిగ్బంధం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు మరియు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా కోట్లు వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కి కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా మహిళల నాయకురాల్లు స్వప్న ,జ్యోతి ,మరియు వి హెచ్ పి ఎస్ ,సి పి హెచ్ పి ఎస్ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ బహుకరణ



**వేములవాడ సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి )** చందుర్తి మండలం లోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల మరిగడ్డలోని 32 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ ను స్థానికులైన ఉపాధ్యాయ దంపతులైన బండ నర్సయ్య మరియు చంద్రకళ ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు భార్గవి గతంలో కూడా వారి సహకారాన్ని గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తల్లిదండ్రులు కూడా వారిని అభిందిందించారు. గ్రామంలోని విద్యావంతులు, గ్రామస్తులు, పెద్దలు వివిధ సంఘాలకు సంబంధించిన నాయకులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఉపాధ్యాయ బృందం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భార్గవి, ఉపాధ్యాయులు రామస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలోని పరికరాలు ధ్వంసం కేసు నమోదు

**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):**
ఆసుపత్రిలోని పరికరాలను ధ్వంసం చేశారని ఆసుపత్రి యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. సిఐ వివరాల ప్రకారం శనివారం రాత్రి జగ్గయ్యపల్లి గ్రామానికీ చెందిన బొమ్మిడేని సాయి తండ్రి సంపత్ చేతికి దెబ్బ తగిలి జమ్మికుంటలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి కి వచ్చాడు. అతని చేయి కి చికిత్స చేసూడగా బొమ్మిడేని సాయి అన్న బొమ్మిడేని అజయ్ అను అతడు కోపంగా హాస్పిటల్ లోపలికి వచ్చి ఎవడ్రా నా తమ్ముని కొట్టింది అంటూ ఆసుపత్రి లోని ఈ సీ జీ పరికరాన్ని, ఆసుపత్రిలోని ఫర్నిచర్ ను మరియు ఆసుపత్రి ముందు గల ఫ్లెక్సీని ధ్వంసం చేసి డ్యూటీ డాక్టర్ ను మరియు సిబ్బందిని నానా బూతులు తిట్టి బెదిరించాడని,సుమారు రూ .2 లక్షల వరకు నష్టం కలిగిందని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మేనేజింగ్ పార్ట్నర్ ఎలుక దేవేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి




**–వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్...**

**హానుమకొండ సెప్టెంబర్ 08(మనవార్త ప్రతినిధి):**సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో,క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్,మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని,లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## *లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన*




**వేములవాడ సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి)**
రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి స్పందన వచ్చింది. వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు శిబిరం నిర్వహించారు. డాక్టర్లు చింతల ప్రభాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ బృందం ఆధ్వర్యంలో 110 మందికి రక్త, కంటి పరీక్షలు చేయగా, 38 మంది ఆపరేషన్ కు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడారు. కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికిచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకువస్తామని తెలిపారు. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు కంటి అద్దాలు ఇస్తారని, బోజన సౌకర్యం కూడా ఉంటుందని వివరించారు. ఈ వైద్య శిబిరానికిసహకరించిన అందరికీ నిర్వాహకులు కృత్ఙతలు తెలియజేశారు. ఈ శిబిరంలో లయన్ బచ్చు వంశీకృష్ణ, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**–స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష ...**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్08 (మన వార్త ప్రతినిధి)** సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 123 ఎంపిటిసి ,12 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయని, వీటి పరిధిలో 3,53,351 ఓటర్లు ఉన్నారని, 278 లొకేషన్స్ లో 712 పోలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్



**–కృత్ఙతలు తెలిపిన బాలిక కుటుంబ సభ్యులు...**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి )** ఓ బాలిక శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిడిదొడ్డి భాగ్య కూతురు వెన్నెముకకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నది. వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను ఆ కుటుంబ సభ్యులు కలిసి విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ బాలిక వెన్నెముక శస్త్ర చికిత్స కోసం రూ. 74,938 ఆర్థిక సహాయం చెక్కును మిడిదొడ్డి భాగ్యకు సోమవారం అందజేశారు. తమ కూతురు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు మిడిదొడ్డి భాగ్య, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్జీలు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించి దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్



**–154 దరఖాస్తుల రాక...**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 08 ( మన వార్త ప్రతినిధి )** ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 49, డీఆర్డీఓకు 32, గృహ నిర్మాణ శాఖకు 14, జిల్లా విద్యాధికారి కార్యాలయం 13, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఉపాధి కల్పన శాఖకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు, ఎస్డీసీ, డీసీఎస్ఓ కు మూడు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్పీ ఆఫీస్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీ మైన్స్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ పీఆర్, డీఐఈఓ, ఎల్డీఎం, మార్కెటింగ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈనెల 17 నుండి స్వాస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ సెప్టెంబర్08(మనవార్త ప్రతినిధి):**మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకూ స్వాస్థ నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో స్వాస్థ్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాలతో మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు . ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు శిబిరాలు నిర్వహించేందుకు స్వాస్థ్ నారీ,సశాక్థ్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్రంలోని మహిళలకు పక్షం రోజుల పాటు నిర్దేశించిన ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు. అధిక రక్తపోటు,మధుమేహం,ఓరల్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు,బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనతకు గురి కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యుక్త వయస్సు అమ్మాయిలకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలలు,గురుకులాలు, కళాశాలలో విద్యార్థినులకు అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. 15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలపై మహిళలకు తెలియజేయాలని,ఇందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలో షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా,స్పెషలిస్ట్ వైద్యులను సమీకరించుకొని ప్రైవేటు డాక్టర్ల అసోసియేషన్ ల సహకారంతో ఈ వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు వివిధ ప్రభుత్వ విభాగాలు తమ యొక్క సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఇన్చార్జి సీఈవో రవి,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్,జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,జిల్లా సంక్షేమ అధికారి జయంతి,సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి నిర్మల,గిరిజన,బీసీ సంక్షేమ శాఖ అధికారులు ప్రేమకళ, లక్ష్మణ్,ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,గైనకాలజిస్టుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీ లక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.



## కౌకూర్ జనప్రియ ఆర్కేడియా వాటర్ కనెక్షన్ల సమస్య పరిష్కారం దిశగా అడుగులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 8 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ లో ని కౌకూర్ జనప్రియ ఆర్కేడియా కాలనీలో నెలకొన్న నీటి కనెక్షన్ల సమస్యను పరిష్కరించేందుకు తెలంగాణ మాస్,మైనంపల్లి హనుమంత్ రావు నాయకత్వంలో సైనిక్‌పురి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తన హామీని నిలబెట్టుకుంటూ, జనరల్ మేనేజర్ సునీల్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే వాటర్ కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు. సమస్య పరిష్కారం కాని పక్షంలో తాను ఆర్కేడియా వాసులతో కలిసి స్వయంగా అధికారులను కలుస్తానని స్పష్టంచేశారు. జనరల్ మేనేజర్ సునీల్ యాప్రాల్ డివిజన్ మేనేజర్ మల్లికార్జున్ రేపటినుండి పనులు ప్రారంభమవుతాయని హామీ ఇవ్వడంతో 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్కేడియా పెద్దలు సంతృప్తితో తిరిగి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తుడిమెల్ల మల్లికార్జున్, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ సామాజిక కార్యకర్త,శ్రీనివాస్ రావు, వెంకటేశ్, సుబ్బారావు, పంకజ్ త్రిపాఠి, కాంగ్రెస్ నాయకులు శివరాజ్, వజ్హాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతున్న కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

**–పెబ్బేరు మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి...**

**పెబ్బేరు. సెప్టెంబర్08 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం



పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభాలు నిర్వహించారు. మొదటిగా కంచిరావుపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. తండాలోని ఆలయ నిర్మాణానికి ఆయన తన సొంత నిధులు రూ. 2లక్షలను విరాళంగా అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తండాకు బీటి రోడ్డు నిర్మాణం గ్రామపంచాయతీ భవన నిర్మాణం ఆలయ నిర్మాణంతోపాటు ప్రభుత్వ పథకాల భాగంగా రేషన్ కార్డులు రేషన్ బియ్యం ఇందిరమ్మ ఇండ్ల లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టేమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పెబ్బేరు మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 45 లక్షల ఖర్చుతో తరగతి గదుల బలోపేతంతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెబ్బేరు మండల పరిషత్ ఆవరణలో ప్లాస్టిక్ వేస్టేజ్ వేరియేషన్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ లను నిర్మించిన 5మంది భవన నిర్మాణ కార్మికుల దంపతులకు శాలువాలతో సన్మానించి నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వనపర్తి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం 650 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పాత సూగూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొత్త సూగూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు. అనంతరం పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గంలో నేటికీ 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. విద్య వైద్యంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రేషన్ బియ్యం లాంటి పథకాలు రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధిని ఇంతకింత పెరిగేలా చేసుకోవాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి హౌసింగ్ డిఇ విటోబా, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, శ్రీ రంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజు, వెంకటరమణ, వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, పట్టణ మాజీ కౌన్సిలర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్‌లో కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ




**కరీంనగర్, సెప్టెంబర్ 08 ( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ రెవిన్యూ గార్డెన్స్ వద్ద ఆదివారం జరిగిన బ్ర్యూన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలోని కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్‌లో వేములవాడకు చెందిన అంకరి రాంచందర్ మార్షల్ ఆర్ట్స్ కుంగ్ ఫు అకాడమీ ( ఏ ఆర్ సి ఎం ) విద్యార్థులు మెరిశారు. స్కైలాబ్ శిక్షణలో పాల్గొన్న 95 మందిలో 82 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ సీనియర్ విభాగం: లత, మహిత, సాయి చరణ్ ప్రథమ స్థానాలు (గోల్డ్ మెడల్స్)జూనియర్ విభాగం: మన్విత, హంసిని, శరత్ చంద్ర, విశ్వతేజ, చైతన్య, దీక్షా నందు, చరణ్య, శ్రీ వైష్ణవి, శ్రీనిత్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. కలర్ బెల్ట్స్ విభాగం: మధుమిత, ప్రవీణ్, సృజన్, సాయి తేజ, దీపక్, ద్వారకనాథ్, శివరామకృష్ణ, విధాత్రి, అధ్వయిత, అశ్విక, నిశిక, బ్రీతిక, రిత్విక్, నిత్యాంత్, నిక్షిత్, కమల్ సాయి, శ్రీ చరణ్య, లాలీన్, వేదాంషిక, శ్రీహన్సీ, ప్రియాంషి, హిమనిష్ బిల్వ, అర్జున్ రెడ్డి, చిన్ మై, సాన్విధ, కుందన, విశ్వ మహాదేవి, తన్వి విధాత్రి మొదలైన వారు కాటస్, ఫైట్, విపెన్ కాటస్ విభాగాలలో గోల్డ్, సిల్వర్, బ్రౌన్ మెడల్స్ గెలుచుకున్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ ఏనగాందుల శ్రీనివాస్ విద్యార్థులకు ట్రోఫీలు అందించారు. (ఏ ఆర్ సి ఎం) వైస్ ప్రెసిడెంట్ గుగులోత్ ప్రకాష్, ప్రసాద్, శ్రావణి లక్ష్మి, లత తదితర మాస్టర్స్ విజయవంతమైన విద్యార్థులను అభినందించారు.

## తంగళ్ళపల్లి కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 08 (మన వార్త)** తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, బోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ వినియోగంలో ఉందా? లేదా అని ఆరా తీశారు. అన్ని తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సీఈసీ విద్యార్థులకు ఎకనామిక్స్ పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యాలయం ఆవరణలో గడ్డి, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.

## ఓటర్ల జాబితా పై సమీక్ష...



**జమ్మికుంట, సెప్టెంబర్ 08( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో సోమవారం ఎంపీడీఓ విజయ్ కుమార్ అధ్యక్షతన ఓటర్ల జాబితా పై వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా మరియు ఓటర్ల ముసాయిదా జాబితా వివరాలు వారికి అందించి వాటిపై ఏవేని అభ్యంతరములు ఉన్నచో తెలుపుపని కోరారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పింగిలి రమేష్, కాంగ్రెసు పార్టీ నాయకులు వి. పరశురాములు, సీపీ ఐ పార్టీ నాయకులు లింగపల్లి అన్వేష్, బీ ఎస్ పి నాయకులు దాసారపు మహేంధర్, సిపిఎం నాయకులు శీలం అశోక్, బీజేపీ నాయకులు ఎస్. సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చక్కని చేతిరాత ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు



**కరీంనగర్, సెప్టెంబర్ (మనవార్త)** కరీంనగర్ జిల్లా ప్రభుత్వపాఠశాల విద్యార్థులందరికీ చక్కని చేతిరాత ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు వచ్చి ప్రయోజనాలను చేకూర్చే ఉద్దేశంతో చేతిరాతకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక దృష్టి సాధించారు. ప్రైవేటు పాఠశాలల యజమానులతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంవోయూలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్, ఎడ్, ఒలింపియాడ్, స్పెల్‌బీ వంటి పోటీ పరీక్షలతో పాటు అనేక క్రీడా పోటీల్లో శిక్షణ ఇప్పించారు. ఈ తరహాలోనే కరీంనగర్‌లోని పారమిత విద్యాసంస్థ సహకారంతో




ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేతిరాత పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. అధికారులు సైతం పరీక్ష పోటీలో పాల్గొన్నారు. ఇంగ్లీష్ రాతలో నైపుణ్యం పెంపొందించేందుకు అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లోనూ పోటీ తత్వాన్ని అలవర్చేందుకు జిల్లా స్థాయి చేతిరాత పోటీలలో పాల్గొనేందుకు వారికి అవకాశం ఇచ్చారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు కూడా జిల్లాస్థాయి పోటీలో ఉత్సాహంగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు రాత పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేతిరాత శిక్షణా నిపుణులు దిద్ది సతీష్ మాట్లాడుతూ నిరంతర సాధనతో మన రాత అందంగా మారుతుంది, మన వ్యక్తిత్వానికి మరింత వెలుగులు చేరుతాయి. ప్రతిఒక్కరూ తమ హ్యాండ్రైటింగ్‌ను అభివృద్ధి చేసుకోవాలని, అది విద్యలోనూ జీవితంలోనూ విజయానికి తోడ్పడుతుందని నేను నమ్ముతున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని చంపినకసాయి కొడుకు

మొదటి పేజీ తరువాత...

బీరయ్య బెదిరించడంతో అక్కడి నుంచి రామచంద్రి పారిపోయాడు. ఇక అంజి కారు తీసుకొని రాగానే డెడ్ బాడీని డిక్కిలో వేసుకొని చింతపల్లి డీఎల్ఐ కాల్వ వద్దకు వెళ్లారు. చీకటి పడే వరకు అక్కడే ఉండి.. చెట్ల పొదల్లో అక్సల్ బ్లేడ్ సహాయంతో తండ్రి బాలయ్య తల, మొండం వేరు చేశారు. అనంతరం తండ్రి చెవులకు ఉన్న నాలుగు బంగారు పోగులను తీసుకున్నారు. తర్వాత డీఎల్ఐ కాలువలో తలను, డిండి చింతపల్లి వాగులో మొండంను పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. నిందితులను గుర్తించిన పోలీసులు వారి కదలికలపై నిఘా పెట్టారు. నమ్మదగిన సమాచారంతో కల్వకుర్తి పట్టణ సమీపంలో ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. అనంతరం నిందితుల సమాచారం మేరకు డెడ్ బాడీ భాగాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. అయితే బీరయ్య కుమార్తె మూడు నెలల క్రితం అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. తండ్రి బాలయ్య చేతబడి చేయించి తన కుమార్తెను చంపించాడని బీరయ్య అనుమానం పెట్టుకున్నాడు. దీనికి తోడు బీరయ్య తల్లిపై ఉన్న భూమి అంశంలోనూ తండ్రీ, కొడుకుల మధ్య తగాదాలున్నాయి. ఈ రెండు కారణాలచేతనే తండ్రి బాలయ్యను కుమారుడు బీరయ్య చంపాడని కల్వకుర్తి డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు.

## మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయండి

మొదటి పేజీ తరువాత...

ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు వివరించగా, మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి వంద రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద గిరిజన పండుగకు సంబంధించి నిర్మాణాలు పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో చారిత్రాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు అన్నీ సక్రమంగా ఉండాలని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాల వారిగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని చెప్పారు. దీనితో పాటు బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# త్రిష ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష 'విశ్వంభర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగాస్టార్, వశిష్ట కాంబోలో రాబోతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సోసియో-ఫాంటసీ కథతో రాబోతున్న ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా విడుదల కాబోతుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 వేడుకలకు త్రిష హాజరైంది. దుబాయ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో.. 2024 సంవత్సరంలో తమ సత్తా సాటిన నటీనటులు, మూవీ యూనిట్స్‌కు ఈ అవార్డులు ప్రకటించారు. ఇక ఇందులో అవార్డు సొంతం చేసుకున్న త్రిష మాట్లాడుతూ.. "2012 నుంచి నేను సైమాకు హాజరవుతున్నాను. ఇది నిజంగా చాలా అభివృద్ధి చెందింది. మాకు ఇంట్లో ఉన్నట్లు అనిపించేలా చేస్తారు. నాలుగు పరిశ్రమలకు సంబంధించిన సెలబ్రిటీలు కలుసుకునే సైమా వేడుకలు అంటే నాకు చాలా ఇష్టం. తరచుగా తమిళ అవార్డులు ఇస్తారు.. కానీ సైమా అవార్డ్సులోనే ప్రతి ఒక్కరినీ చూడొచ్చు. ఇది చాలా ప్రత్యేకమైనది.. ఎప్పటికీ మర్చిపోలేని క్షణాలు మాకు అందిస్తుంది. నా ప్రయాణంలో భాగమైన నా దర్శకులు, నిర్మాతలు, నటులు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. నేను చేసిన కొన్ని చిత్రాల గురించి నేను చాలా గర్వపడుతున్నాను. కొన్ని సినిమాలు గొప్ప పాఠాలు నేర్పించాయి. నేను నిజమైన ప్రేమను పొందాను. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇక నుంచి ఇంకా బాగా నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఎల్లప్పుడూ నా వెనకాలే ఉంటూ నన్ను ప్రోత్సహిస్తున్నందుకు నా ప్రియమైన శ్రేయోభిలాషులు, అభిమానులు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# కోలీవుడ్‌లో బంపర్ ఆఫర్ అందుకున్న శ్రీదేవి



యంగ్ హీరోయిన్ శ్రీదేవి అప్పల 'కోర్టు' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఇందులో నటించిన శ్రీదేవికి ఫుల్ పాపులారిటీ వచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు తమిళ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. కేజీఆర్‌కు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. త్వరలోనే షూటింగ్ స్టార్ట్ కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, శ్రీదేవికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఆసక్తిని పెంచుతోంది. ఈ భామ కోలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్ అందుకున్నట్లు పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కెన్ కరుణాస్ హీరోగా నటిస్తున్న సినిమాలో శ్రీదేవి హీరోయిన్‌గా చేస్తున్నట్లు టాక్. స్కూల్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో అనిష్మా, ప్రియాంశి యాదవ్, సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలో నటిస్తుండగా.. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు 'కాదలన్' టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు టాక్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ అవుతుండగా.. శ్రీదేవి బంపర్ ఆఫర్ అందుకుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# ఉత్కంఠగా మారిన
# దులీప్ ట్రోఫీ ఫైనల్..



భారత దేశవాళీ క్రికెట్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు సౌత్ జోన్ మరియు సెంట్రల్ జోన్ జట్లు అర్హత సాధించాయి. సెప్టెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు బెంగళూరులోని అత్యంత ఆధునికమైన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ స్టేడియంలో ఈ తుది సమరం జరగనుంది. రెండు బలమైన జట్ల మధ్య జరగనున్న ఈ ఫైనల్ మ్యాచ్ క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను పెంచుతోంది. సెమీఫైనల్‌లో రెండు మ్యాచ్‌లు కూడా డ్రాగా ముగియడం ఈ టోర్నమెంట్‌లో ఒక ఆసక్తికరమైన అంశం. నిబంధనల ప్రకారం, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన జట్లను విజేతలుగా ప్రకటించారు. ఈ క్రమంలో, మొదటి సెమీఫైనల్‌లో సౌత్ జోన్ జట్టు ఉత్తరాంచల్ జోన్‌పై మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించి ఫైనల్‌లోకి ప్రవేశించింది. అదేవిధంగా, రెండో సెమీఫైనల్‌లో సెంట్రల్ జోన్ జట్టు, స్టార్ ఆటగాళ్లు జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ వంటివారితో కూడిన వెస్ట్ జోన్‌ను మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది. దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో వెస్ట్ జోన్ వంటి పటిష్టమైన జట్టును సెమీఫైనల్‌లోనే ఓడించడం సెంట్రల్ జోన్ యొక్క అద్భుతమైన ప్రదర్శనకు నిదర్శనం. ముఖ్యంగా స్టార్ ఆటగాళ్లు లేకుండానే సెంట్రల్ జోన్ ఈ విజయాన్ని సాధించడం వారి బృంద స్ఫూర్తికి, దృఢత్వానికి నిలువుటద్దం. మరోవైపు, సౌత్ జోన్ జట్టు కూడా టోర్నమెంట్ అంతటా స్థిరమైన ప్రదర్శనను కనబరిచింది. వారి ఆటగాళ్ల అద్భుతమైన ప్రతిభ ఫైనల్‌లో ఏ మేరకు ప్రభావితం చేస్తుందో చూడాలి. వెస్ట్ జోన్ జట్టు సెమీస్‌కే పరిమితం కావడం కొంత నిరాశ కలిగించినప్పటికీ, ఫైనల్‌లో సౌత్ జోన్ మరియు సెంట్రల్ జోన్ జట్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. దులీప్ ట్రోఫీ చరిత్రలో ఈ రెండు జట్లు తలపడటం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. క్రికెట్ విశ్లేషకులు ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎవరు విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంటారో వేచి చూడాలి.

# మళ్లీ అదే స్టోరీ...
## ఇక్కడ ఫ్లాప్ అక్కడ హిట్



ఒకప్పుడు తమిళ సినిమాల క్వాలిటీనే వేరుగా ఉండేది. మార్కెట్ పరంగా రేంజ్ తక్కువ కావచ్చు కానీ.. కంటెంట్ క్వాలిటీ మాత్రం ఇండియాలో ఏ ఇండస్ట్రీకి తీసిపోని స్థాయిలో అక్కడి సినిమాలుండేవి. అక్కడ అనేక ప్రయోగాలు జరిగేవి. కమర్షియల్ సినిమాల్లోనూ వైవిధ్యం చూపించేవాళ్లు. రొటీన్ సినిమాలను పెద్దగా పట్టించుకునే వాళ్లు కాదు. కానీ గత దశాబ్ద కాలంలో మొత్తం మారిపోయింది. తమిళ సినిమాల క్వాలిటీ బాగా పడిపోయింది. ఒకప్పుడు అద్భుతమైన సినిమాలు అందించిన శంకర్, మణిరత్నం, మురుగదాస్ లాంటి దర్శకుల నుంచి పేలవమైన సినిమాలు వస్తున్నాయి.మురుగదాస్ సంగతే తీసుకుంటే.. 'స్పైడర్' దగ్గర్నుంచి ఆయన వరుసగా డిజాస్టర్లు డెలివర్ చేస్తున్నాడు. ఈ ఏడాది బాలీవుడ్లో ఆల్రెడీ 'సికందర్' సినిమాతో షాక్ తిన్నాడు మురుగదాస్. తమిళంలో తీసిన 'మదరాసి'తో ఆయన పుంజుకుంటాడేమో అని అభిమానులు ఆశించారు. ఐతే ఈ సినిమాకు కూడా డివైడ్ టాక్ తప్పలేదు. మురుగదాస్ గత చిత్రాలతో పోలిస్తే కొంచెం బెటర్ అనే టాక్ వచ్చింది తప్ప.. ఓవరాల్‌గా ఇది మెప్పించే సినిమా అయితే కాదు. విపరీతమైన సాగతీత.. యాక్షన్ ఎపిసోడ్లు తప్ప విషయం లేని బోరింగ్ సెకండాఫ్ సినిమాకు పెద్ద మైనస్ అయింది. తెలుగులో ఈ సినిమాకు ఆరంభం నుంచి ఆశించిన వసూళ్లు లేవు. రెండో రోజు సినిమా మరింత వీక్ అయింది. ఇక్కడ 'మదరాసి' ఫ్లాప్ అని తేలిపోయింది. కానీ తమిళంలో మాత్రం 'మదరాసి' వీకెండ్లో బాగా ఆడుతోంది. శుక్ర, శనివారాల్లో ఈ చిత్రం తమిళంలో మంచి ఆక్యుపెన్సీలతో నడిచింది. ఆదివారం కూడా చెన్నై సహా మేజర్ సిటీస్‌లో 'మదరాసి' స్ట్రాంగ్‌గానే కనిపిస్తోంది.

# నరకం అంటూనే టికెట్లు కొంటున్నారు



ఇటీవలే విడుదలైన బాలీవుడ్ మూవీ భాగీ 4కి యునానిమస్ గా నెగటివ్ టాక్, రివ్యూలు వచ్చేశాయి. మితిమీరిన హింస, తలాతోకా లేని కథా కథనాలతో థియేటర్లో కూర్చుకున్న ప్రేక్షకులతో నరకం స్పెల్లింగ్ రాయించిందనే కామెంట్ చాలా చిన్నదని చెప్పాలి. హీరో టైగర్ శ్రాఫ్ రెండున్నర గంటల పాటు దైవాంశ సంభూతుడిలా వేల కొద్ది బుల్లెట్లు, వందల కత్తిపోట్లు తగిలించుకునా నిటారుగా నిలబడి ఫైట్లు చేసిన వైనం మంచి ట్రోలింగ్ మెటీరియల్. సంజయ్ దత్ ఈ మూవీలో నరికిన చేతులు, తలలు లెక్కబెట్టాలంటే ఒక అయిదారుగురు లెక్కల టీచర్లకు డబ్బులిచ్చి మరీ కూర్చోబెట్టాలి. అయినా వాళ్ళు కరెక్ట్ గా చెప్పలేరు. ఇంత తేడా కంటెంట్ ఉన్న భాగీ 4 ఈ ఫ్రాంచైజ్ కి మాస్ లో ఉన్న ఫాలోయింగ్ వల్ల వీకెండ్ వరకు బాగానే వసూళ్లు రాబట్టింది. ట్రేడ్ లెక్కల ప్రకారం ఆదివారం రాకముందే ఇరవై నాలుగు కోట్లకు పైగా వసూలు చేయడం విచిత్రమే. అలాని జనాలు దీని గురించి పాజిటివ్ గా చెప్పడం లేదు. సోషల్ మీడియా వేదికగా తలంటుతూనే ఉన్నారు. దీంతో పాటే విడుదలైన ది బెంగాల్ ఫైల్స్ లో వివాదాస్పద అంశాలు, తెలుసుకోవాల్సిన సత్యాలు చాలా ఉన్నా ఆడియన్స్ దానికి దూరంగా ఉన్నారు. స్టార్లు లేకుండా మరీ మూడున్నర గంటల పాటు దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి చెప్పిన కథ డాక్యుమెంటరీ ఫీలింగ్ ఇచ్చింది. క్రిటిక్స్ ని ది బెంగాల్ ఫైల్స్ మెప్పించినప్పటికీ కమర్షియల్ గా మాత్రం డిజాస్టర్ వైపు వెళ్తోంది. దానికి భాగీ 4 కారణం కాదు కానీ నిడివి పెద్ద దెబ్బ కొట్టింది. అన్నట్టు భాగీ సిరీస్ లో ఇప్పటిదాకా వచ్చినవన్నీ రీమేకులే కావడం గమనార్హం. భాగీకి పునాది పడింది ప్రభాస్ వర్షంతో. భాగీ 2 కోసం అడవి శేష్ క్షణంని తీసుకున్నారు. భాగీ 3కి నాగచైతన్య తడాకా ఉపయోగపడింది. ఇప్పుడు భాగీ 4కి తమిళ మూవీ ఐయితు ఐయుతు ఐయుతుతో పాటు గోపీచంద్ ఒంటరి, బాలకృష్ణ లయన్ ని వాడుకున్నారు. అయినా ఉత్తరాది ప్రేక్షకులు మహా వెరైటీ. కొన్నిసార్లు తేడాగా ఉన్న డిజాస్టర్లకు కూడా కాసులు కురిపించేస్తారు.

# జింబాబ్వే కెప్టెన్ సంచలనం.. కోహ్లీ, సూర్యల రికార్డు బద్దలు




క్రికెట్‌లో ఏ ఆటగాడు ఎప్పుడు చరిత్రను సృష్టిస్తాడో మనం అస్సలు ఊహించలేము. ఒకోసారి స్టార్ ఆటగాళ్ల రికార్డులను.. చిన్న జట్టులోని ఆటగాళ్లు తిరగరాస్తారు. ఇలాంటి ఘటనే శ్రీలంక, జింబాబ్వే మధ్య జరిగిన టి-20 మ్యాచ్‌లో చోటు చేసుకుంది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అంతర్జాతీయ టి-20ల్లో చరిత్ర సృష్టించాడు. ఐసిసి ఫుల్ మెంబర్స్ దేశాల్లో అత్యధిక సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలో టిం ఇండియి స్టార్లు విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లను వెనక్కి నెట్టాడు. శనివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో మొత్తం రజా తన టి-20 కెరీర్‌లో 17 సార్లు ఈ అవార్డును అందుకున్నాడు. కోహ్లీ, స్కైలు 16 సార్లు ఈ అవార్డును సొంతం చేసుకున్నరు. ఓవరాల్‌గా ఐసిసి సభ్య దేశాలన్నీకలిపి టి-20ల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న రికార్డు మలేసియా ఆటగాడు విరన్‌దీప్ సింగ్ పేరిట ఉంది. ఇతను 22 సార్లు ఈ అవార్డును సొంతం చేసుకున్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com